క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కాజీపేట అర్బన్: హనుమకొండ టీబీ ఆస్పత్రి పరిధిలోని 11కేవీ మరమ్మతుల్లో భాగంగా గురువారం ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం చోటు కలుగనుందని డీఈఈ హనుమకొండ టౌన్ సాంబరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేయూ పీఎస్, విజయ్ గణపతినగర్, విద్యారణ్యపురి, సీఆర్పీఎఫ్ క్యాంప్, పలివేల్పుల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఆడాలి



కేయూ క్యాంపస్: క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలని సుబేదారి ఇన్‌స్పెక్టర్ ఎంఏ.షుకూర్ సూచించారు. హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండలోని షైన్ విద్యా సంస్థల అధినేత కుమార్‌యాదవ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నోముల కిశోర్, జిల్లా కార్యదర్శి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శులు మంద సురేష్, బాధ్యులు ఓర్సు చిరంజీవి, శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, వంగాల ప్రణయ్, రాచపుడి యువన్, పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్ట్‌రోడ్డులో వాహన తనిఖీలు




ఖిలా వరంగల్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిలో ఖిలా వరంగల్ పెట్రోల్ బంక్ జంక్షన్, ఆర్టీఏ జంక్షన్లలో ఇన్‌స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రంగశాయిపేట నుంచి ఫోర్ట్‌రోడ్డు పెరకవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్తున్న ఎమ్మెల్యే నరేందర్ వాహనాన్ని పోలీసులు నిలిపి తనిఖీ చేశారు.

పేకాట శిబిరంపై దాడి




వరంగల్ క్రైం: పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేసి ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దమ్మగడ్డ పరిసర ప్రాంతాల్లో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న మట్టెవాడకు చెందిన పీ.దీపక్, మాందారిపేటకు చెందిన నిమ్మల రాజ్‌కుమార్, హనుమకొండ డబ్బాల ప్రాంతానికి చెందిన ఎండీ.ఫిరోజ్, సుధానగర్‌కు చెందిన చుక్కపాటి శ్రీనివాస్, శాయంపేటకు చెందిన కొయ్యడ నాగరాజు, సమ్మయ్యనగర్‌కు చెందిన ఈనాడు రాజు, ఏనుగుల గడ్డకు చెందిన కుమ్మరి శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.11,400 నగదు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ వివరించారు. దాడుల్లో ఇన్‌స్పెక్టర్ బాబులాల్, ఎస్సైలు వంశీకృష్ణ, నిసార్‌పాషా పాల్గొన్నారు.

రూ.6వేల మద్యం పట్టివేత



ఖిలా వరంగల్: వరంగల్ దూపకుంట రోడ్డులో అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్న బూర శ్రీనివాస్ ఇంటిపై ఎస్సై మున్నీర్ ఉల్లా ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితుడు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని, అతడి నుంచి సుమారు రూ.6,562 విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ సురేష్ గౌడ్ తెలిపారు.

కొనసాగుతున్న భూ సర్వే



వరంగల్ చౌరస్తా: వరంగల్‌లోని గోవింద రాజుల గుట్ట దేవాలయ భూములకు సంబంధించిన సర్వే కొనసాగుతోంది. సర్వే నంబరు 15/2లో బుధవారం సర్వే చేపట్టారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత పర్యవేక్షణలో హైకోర్టు న్యాయవాది రవీందర్ రెడ్డి, ఏడీ దేవరాజ్, ఆర్డీఓ భుజంగరావు, రెవెన్యూ సర్వేయర్ సందీప్, ఈడీ అనిల్, స్థానిక నాయకులు చింతాకుల సునీల్, బాషపాక సదానందం, కొమ్ము రాజ్‌కుమార్, అర్చకులు శ్రీనివాసస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అట్ల బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ సంబరాల్లో భాగంగా నగరంలో ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒకచోటుకు చేర్చి వాటి చుట్టూ తిరుగుతూ మహిళలు సందడి చేశారు. అలాగే, కళాశాలల్లో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు కోలాటం ఆడారు. - సాక్షి నెట్‌వర్క్



హనుమకొండ బన్సాల్ కళాశాలలో..



మడికొండ టీఎన్జీఓస్ కాలనీలో..



వరంగల్ స్టేషన్‌రోడ్డులో..



వేయి స్తంభాల దేవాలయంలో..



హంటర్‌రోడ్డులోని మెడికేర్ ఆస్పత్రిలో..



హంటర్‌రోడ్డులోని న్యూసైన్స్ కళాశాలలో..



దేశాయిపేట: పద్మావతి కళాశాలలో..



టీఎన్జీఓస్ భవన్‌లో బతుకమ్మ సంబరాలు


పూజలందుకుంటున్న దుర్గామాత



ప్రత్యేకాలంకరణలో శారదాంబ అమ్మవారు



త్రిమూర్తి అలంకరణలో రాజరాజేశ్వరి



కాజీపేటలో దుర్గామాత అమ్మవారు



వరంగల్: పూజలు చేస్తున్న భక్తులు

రామన్నపేట: శృంగేరి సంప్రదాయ పద్ధతుల్లో వరంగల్ శృంగేరి శంకరమఠంలో వైభవంగా జరుగుతున్న శారద శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం ప్రధాన అర్చకుడు సంగమేశ్వర జోషి ఆధ్వర్యంలో అర్చకులు చంద్రశేఖర్ శర్మ, సాయిగణేష్ శర్మ, విశాల్ శర్మ, వివేక్ శర్మ.. శారదాంబ అమ్మవారికి అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారిని ఎమ్మెల్సీ సారయ్య, బీజేపీ నేత గంట రవికుమార్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ శ్రవణ్‌కుమార్, పోల నటరాజు దర్శించుకున్నారు.

త్రిమూర్తి అలంకరణలో రాజరాజేశ్వరి

హన్మకొండ కల్చరల్: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ ఎంజీఎం ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారిని బుధవారం త్రిమూర్తిగా అలంకరించారు. ఈ సందర్భంగా అర్చకుడు ఎల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో భక్తులు పూజలు చేశారు.

కుష్మాండ అవతారంలో అమ్మవారు

వరంగల్: వరంగల్ కొత్తవాడ హనుమాన్ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని కుష్మాండ అవతారంలో అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ప్రవీణ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఒక్కో అవతారంలో దర్శనమిచ్చే దేవికి తొమ్మిది రకాల ప్రసాదాలు నైవేద్యంగా పెడుతూ నిత్యం అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: 55వ డివిజన్ సత్యసాయి కాలనీ, 56వ డివిజన్ రేణుక ఎల్లమ్మ కాలనీ, దేవరాజ్, గణేష్‌నగర్ కాలనీల్లో ప్రతిష్ఠించిన అమ్మవారిని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి బుధవారం రమేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.

ఏర్పాట్లు చేయకపోవడం శోచనీయం



వరంగల్: మాట్లాడుతున్న హరిశంకర్

వరంగల్: ఎన్నికల కోడ్ పేరుతో ఉత్సవాలకు ఏర్పాట్లు చేయకపోవడం శోచనీయమని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ అన్నారు. కాశిబుగ్గలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పర్వదినాలకు ఏర్పాట్లు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గడల కుమార్‌యాదవ్, మేఘరాజ్, సుమన్‌ఖత్రి, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ అపురూప రజనీష్ పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయండి

హసన్‌పర్తి: బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు ఎన్నికల కోడ్ అంటూ అధికారులు తప్పించుకుంటున్నారని, ఈక్రమంలో వెంటనే నిధులు విడుదల చేయాలని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ డిమాండ్ చేశారు. 66వ డివిజన్ హసన్‌పర్తిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారపల్లి రాంచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, నాయకులు సాయి, సుమన్ పాల్గొన్నారు.

బతుకమ్మకు సదుపాయాలు కల్పించాలి

హన్మకొండ అర్బన్: హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఇప్పటి వరకు బతుకమ్మ వేడుకలకు అధికారులు ఏర్పాట్లు చేయకపోవడం సిగ్గుచేటని, వెంటనే తగిన సదుపాయాలు కల్పించాలని 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల సూచించారు. కనీసం సద్దుల బతుకమ్మ వేడుకలైనా ఇరు జిల్లాల కలెక్టర్లు, కార్పొరేషన్ కమిషనర్, మేయర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న దినేష్ మాదిగ

కాజీపేట అర్బన్: శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేపడుతున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్‌మాదిగ కోరారు. 31వ డివిజన్‌లోని న్యూశాయంపేటలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో దినేష్ మాట్లాడుతూ ఈనెల 23న జిల్లాకు వస్తున్న మంద కృష్ణమాదిగ రథయాత్రకు స్వాగతం పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుకుమార్, గంగారపు శ్రీనివాస్, రాజు, భిక్షపతి, సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు



నిత్యావసరాలు అందజేస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి

కాజీపేట అర్బన్: ఇటీవల మృతి చెందిన ఆటో డ్రైవర్ గంగ్రతి రాజు కుటుంబానికి 31వ డివిజన్ న్యూశాయంపేటలోని శ్రీరాజరాజేశ్వరి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రూ.30 వేలను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వేల్పుల సాంబమూర్తి, ఉపాధ్యక్షుడు బోళ్ల సునీల్, కోశాధికారి రాసమల్ల సురేష్, లక్ష్మణ్, పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

హసన్‌పర్తి: అనారోగ్యంతో మరణించిన పలివేల్పులకు చెందిన మంద వీరయ్య కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి చేయూతనిచ్చారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోతరబోయిన లోకేష్, నాయకులు పెద్దబోయిన నాగరాజు, భూపాల్, దేవరకొండ శంకర్, విజేందర్, రంజిత్, రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రమేష్ పరామర్శ

కరీమాబాద్: 44వ డివిజన్ బట్టుపల్లి గ్రామానికి చెందిన పూజారి రాజు, మగ్గిడి స్వామి ఇటీవల మృతిచెందారు. కాగా, బాధిత కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం పరామర్శించారు. వారికి ఆర్థికసాయం చేయడమే కాకుండా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

27నుంచి కేయూలో వర్క్‌షాప్



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, అధ్యాపకులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 27, 28, 29 తేదీల్లో మూడు రోజులపాటు ఈసీఈ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఈ మేరకు వర్క్‌షాప్‌నకు సంబంధించిన బ్రోచర్‌ను కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌రావు, తదితరులు బుధవారం ఆవిష్కరించారు. మ్యాట్ ల్యాబ్ అండ్ 3డీ ప్రింటింగ్ అప్లికేషన్స్ ఇన్ ఇంజనీరింగ్‌పై ఈ వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సదానందం, కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహేందర్, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ సీహెచ్.రాధిక, డాక్టర్ ఆసిం ఇక్బాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు సహకరించాలి



కరీమాబాద్: సీపీకి బొకే అందజేస్తున్న దసరా ఉత్సవ కమిటీ బాధ్యులు

కరీమాబాద్: వరంగల్ ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలకు బందోబస్తు ఏర్పాటు చేసి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఉత్సవ కమిటీ బాధ్యులు కోరారు. ఈమేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్‌బాబు, మండ వెంకన్న, నరేందర్, కోటేశ్వర్, అఖిల్ పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు

కాశిబుగ్గ: కాశిబుగ్గలో సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ దుస్సకుంట చెరువులో పేరుకుపోయిన చెత్తాచెదారం, గుర్రపు డెక్కను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సిబ్బంది తొలగించారు. ఈ పనులను మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో నాయకులు వేముల నాగరాజు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా ఖాదీ మహోత్సవం



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం అన్నాసాగరం శివారులోని సుమతిరెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఖాదీ మహోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా జాతీయ గ్రామీణ ఖాదీ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనోజ్ పాల్గొని మాట్లాడారు. ఖాదీ పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహికులకు రాయితీలు అందించనున్నట్లు చెప్పారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి దేశ ఆర్థిక పురోభివృద్ధికి సహకరించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మరో పదిమందికి ఉపాధి కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఖాదీ మహోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గ్రామీణ ఖాదీ ఇండస్ట్రీస్ రాష్ట్ర నోడల్ ఆఫీసర్ సంజీవరావు, జిల్లా నోడల్ ఆఫీసర్ రాజేష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కుమారస్వామి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మూల దేవేందర్ పాల్గొన్నారు.

మాదిగలకు 23 సీట్లు కేటాయించాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సభ్యులు

కాశిబుగ్గ: అసెంబ్లీ ఎన్నికల్లో మాదిగలకు అన్ని రాజకీయ పార్టీలు 25 సీట్లు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కేదాసి మోహన్ డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాశిబుగ్గ జంక్షన్‌లో మాదిగల యుద్ధభేరికి సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో నవంబర్ 5న చేపట్టిన చలో ఇందిరాపార్కు మాదిగల యుద్ధభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నమిండ్ల చిన్నస్వామి, వద్దూరి కుమారస్వామి, కేదాసి ప్రేమ్‌సాగర్, కొంగర స్వామి, కొమ్ముల యేసేబు, ఆకులపల్లి ఉప్పలయ్య, దయాకర్, సుధాకర్, కుమార్, పృథ్వీరాజ్, దిలీప్, రాజు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

బీజేపీలో కార్యకర్తలకు గుర్తింపు

హసన్‌పర్తి: భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి గుండమీది శ్రీనివాస్ వర్ధంతిని హసన్‌పర్తి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పాటుపడిన శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారపల్లి రాంచంద్రారెడ్డి, బీజేపీ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు మేకల హరిశంకర్, దేవరకొండ అనిల్, తాళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపులు ఐక్యంగా ఉండాలి



కరీమాబాద్: మున్నూరుకాపులు ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు మద్దతివ్వాలని ఆ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ పోతు కుమారస్వామి అన్నారు. కరీమాబాద్ మున్నూరు కాపు సంఘం భవనంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ దేశాయిపేటలో మున్నూరుకాపు సంఘానికి 4,200 గజాల స్థలం ఇప్పించినందుకు, ఉర్సు శివారు ఖమ్మం బైపాస్‌లో ఎకరం 23 గుంటల భూమిని ఇప్పిస్తానని హామీ ఇచ్చిన తూర్పు ఎమ్మెల్యే నరేందర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కేడల జనార్దన్, పెంచాల గోపాల్, గడ్డం రమేష్, మేడిది మధుసూదన్, వొగిలిశెట్టి అనిల్, కుందారపు రాజేందర్, పల్లం రవి, సిద్దం రాజు, అడ్‌హాక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డం నాగార్జునను గెలిపించండి

నయీంనగర్: వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎంసీపీఐ(యూ) అభ్యర్థిగా పోటీలో ఉన్న అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం నాగార్జున ముదిరాజ్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలని ఎంసీపీఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రవి మాట్లాడుతూ ప్రజా ఎజెండాగా పనిచేస్తున్న వామపక్ష బహుజన శక్తులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎన్‌రెడ్డి హంసారెడ్డి, మాస్ సావిత్రి, గోనె కుమారస్వామి, రాజిరెడ్డి, ఓదయ్య, మొగిలి, కుమార్ పాల్గొన్నారు.

టీడీపీ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వండి

హన్మకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని హనుమకొండ రాగన్న దర్వాజకు చెందిన చీకటి రాజు కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని టీడీపీ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. 1998నుంచి ఇప్పటి వరకు పార్టీ డివిజన్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని, తెలంగాణ ఉద్యమంలో యూత్ జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమ జిల్లా కన్వీనర్‌గా, హనుమకొండ జేఏసీ వ్యవస్థాపకుడిగా, రజకుల అభ్యున్నతికి పోరాడుతున్నానని పేర్కొన్నారు.

వెండి మకర తోరణం, గొడుగు బహూకరణ

మడికొండ: మడికొండలో మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంపై ఉన్న అమ్మవారికి మడికొండ గ్రామానికి చెందిన బెలిదె కిషన్ – శోభారాణి దంపతులు కిలో వెండి మకర తోరణం, గొడుగును బుధవారం బహూకరించారు. కాగా, అమ్మవారు బుధవారం మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో అర్చకుడు అభిలాష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



కాజీపేట రూరల్: రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, డిమాండ్లు, హక్కుల సాధనే ధ్యేయంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ జోన్ ప్రెసిడెంట్ కామ్రేడ్ శ్రీనివాస్ తెలిపారు. కాజీపేట రైల్వే డీజిల్ లోకోషెడ్ వద్ద రైల్వే మజ్దూర్ యూనియన్ డీజిల్ బ్రాంచీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే కార్మికుల సమస్యలు, డిమాండ్లను కేంద్రం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైల్వే మజ్దూర్ యూనియన్‌లో చేరిన రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ఆఫీస్ బేరర్లను కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో రైల్వే మజ్దూర్ యూనియన్ డీజిల్ బ్రాంచీ నాయకులు, రైల్వే ఎస్సీ, ఎస్టీ నాయకులు, ఓబీసీ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ నరేంద్రకుమార్‌కు అస్వస్థత

కాశిబుగ్గ: 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ కొన్ని రోజులుగా న్యూమోనియాతో బాధపడుతున్నాడు. బుధవారం సమస్య తీవ్రం కావడంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. న్యూమోనియాతో లంగ్స్ ఇన్‌ఫెక్షన్ అయినట్లు వైద్యులు తెలపడంతో మెరుగైన వైద్యం కోసం నరేంద్రకుమార్‌ను హైదరాబాద్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగ సంఘం నాయకులు

హన్మకొండ అర్బన్: కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను తెలంగాణ పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హనుమకొండ జిల్లా నూతన కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేరెళ్ల విజయ్‌కుమార్, చాగంటి రవి, అసోసియేట్ అధ్యక్షుడు ముషం రామకృష్ణ, ఉపాధ్యక్షుడు ఎండీ.అంకుశావళి, కోశాధికారి మాడుగుల రాజమౌళి, సంయుక్త కార్యదర్శి మైదం కిరణ్, కో ఆప్షన్ సభ్యులు దూడపాక సరిత, నజీర్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూడపాక సరిత, వనజాకుమారి పాల్గొన్నారు.

'దళిత బంధు కాదు బీఆర్ఎస్ బంధు'

కాజీపేట అర్బన్: దళిత బంధు పథకాన్ని బీఆర్ఎస్ బంధుగా మార్చి పార్టీ నాయకులకు మాత్రమే అందజేస్తూ అర్హులైన దళితులను దగా చేస్తున్న బీఆర్ఎస్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌ఖన్నా పిలుపునిచ్చారు. ఈమేరకు హనుమకొండ అంబేడ్కర్ విగ్రహం వద్ద టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మేడ స్వామి, మొగిళి, సుధాకర్, విజయ్‌కుమార్, యోగి, రాకేష్ పాల్గొన్నారు.

టీవీ టవర్ కాలనీలో మహా అన్నదానం

కాజీపేట అర్బన్: 57వ డివిజన్ పరిధిలోని టీవీ టవర్‌కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ నల్ల స్వరూపరాణి సుధాకర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు పల్లెపాటి సమ్మిరెడ్డి పాల్గొని భోజనం వడ్డించారు. కార్యక్రమంలో టీవీ టవర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కిషన్‌రెడ్డి, కోశాధికారి పూజారి మనోజ్‌కుమార్, నోముల మల్లారెడ్డి, అలూరి రమేష్‌రావు, బుచ్చిరెడ్డి, రామారావు, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవయవ దాతకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న సదాశయ ఫౌండేషన్ సభ్యులు

హన్మకొండ అర్బన్: తన మరణానంతరం కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు ఆరుగురి జీవితాల్లో వెలుగులు నింపిన నగరంలోని సుబేదారిలోని శాంతినగర్ చెందిన కాగితోజు హరికృష్ణ చిత్రపటం వద్ద సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, సభ్యులు నివాళులర్పించారు. మృతుడి స్వగృహంలో బాధితుడి భార్య స్వప్న, తల్లిదండ్రులు వెంకటలక్ష్మి – వెంకటరాజం, హర్షిత, ధ్రువ, కుటుంబ సభ్యులను ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం పరామర్శించి అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నిమ్మ శ్రీనివాస్, ఆర్తి సంపత్‌కుమార్, సాగంటి మంజుల పాల్గొన్నారు.